జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 29 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 5

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి : కలెక్టర్



ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి నిర్వాహకులను ఆదేశించారు.సోమవారం గన్నేరువరం మండల కేంద్రంతో పాటు మాదాపూర్ గ్రామంలో డీసీఎంఎస్

మిగతా 2 లో...



# పట్టభద్రుల కోసం... పదవీ త్యాగం

- పందొమ్మిది సంవత్సరాల సర్వీస్ ఉండగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా
- పెద్దల సభకు వన్నె తెస్తా
- పట్టభద్రులు మార్పుకు నాంది కావాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:

ప్రముఖ విద్యావేత్త, నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు మంచి పౌరులుగా తీర్చిదిద్దిన అధ్యాపకుడు, విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత, సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న హరికృష్ణ ప్రస్తుతం గజ్వేల్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ గా పనిచేస్తూ తన పందొమ్మిది సంవత్సరాల ఉద్యోగ వ్యవధి ఉన్నప్పటికీ కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయాలనే ఒక లక్ష్యంతో సాహసోపేత నిర్ణయం తీసుకొని సోమవారం ఉదయం తన యొక్క ఉద్యోగానికి నాంది పలుకుతూ రాజీనామా చేశారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో

మిగతా 2 లో...

# విద్యార్థుల అస్వస్థతపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్

- డంప్ యార్డ్ ను తరలించాలని ఆదేశాలు జారీ
- అస్వస్థతకు గురైన కే.జి.బీ.వి విద్యార్థులను పరామర్శించిన మంత్రి
- బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



రామగిరి, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి

కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికల విషయంపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఘటనకు దారి తీసిన డాంప్ నీ వెంటనే అక్కడి నుండి తొలగించాలని అదేశించారు. అస్వస్థతకు గురైన బాలికలకు పూర్తిస్థాయిలో కోలుకునేవరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం

మిగతా 2 లో...

# వినియోగదారుల అవసరాల నిమిత్తం మూడు ఇసుక రిచ్ లకు అనుమతి



ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:

వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని మూడు ఇసుక రీచ్ ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతులను మంజూరు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో డిస్టిక్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి ఇసుక రీచ్

మిగతా 2 లో...



# గత ప్రభుత్వం చేయని రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోంది..

- కటింగ్ లేకుండా వడ్లు కొనుగోళ్ళు
- రైతులకు మిల్లర్లతో సంబంధం లేదు
- మాట ఇచ్చినం మడమ తిప్పం
- సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి

గత ప్రభుత్వం చేయని సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం మండలంలోని కాట్నపల్లి, కోమండ్లపల్లి, నీరుకుళ్ళ, గట్టేపల్లి, కదంబాపూర్ గ్రామాలతో పాటు పట్టణంలోని శాస్త్రి నగర్, పూసాలలో ఐకెపి, సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సన్నవడ్లను పండించాలని చెప్పి రైతులకు బోనస్ ఇవ్వడం ఏమో గాని కనీసం వాటిని కొనుగోలు చేపట్టలేదని అన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని . ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత

మిగతా 2 లో...

## విద్యార్థుల అస్వస్థతపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్

(మొదటి పేజీ తరువాయి...)

మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూయిడ్స్, స్టెరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. 53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు పంటను కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు తప్ప ,తాలు లేకుండా చూసుకోవాలన్నారు. అధికారులు, నిర్వాహకులు సైతం రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. తూకంలో కోతలు లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం చేయని రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోంది

(మొదటి పేజీ తరువాయి...)



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని. రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు పంటల పెట్టుబడి తిరిగి రుణాలు ఇస్తున్నట్టు వివరించారు. సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ వడ్డీలకు సైతం సరిపోలేదని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నిర్భయంగా ఉండొచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి రైతులు వెంటనే రసీదులు తీసుకుని ఇళ్ళకు వెళ్ళొచ్చని, వడ్ల కటింగ్, రైస్ మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి కటింగ్ ల పేరిట గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దలు నిలువు దోపిడీ చేశారని, రైతులకు జరిగిన అన్యాయం తనను ఎంతగానో కలిసి వేసిందని , రైతులను ఆదు కోవడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మేకలు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, కలేపల్లి జానీ, కల్వల శ్రీనివాస్, ఉస్తేం గణేష్, సతీష్ రావు, ఆనంద్ రావు, సతీష్ , రమేష్, చంద్రయ్య, సతీష్, రవి, సిద్ద తిరుపతి,అజయ్,కనకయ్య,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల కోసం పదవీ త్యాగం





(మొదటి పేజీ తరువాయి...)

ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాల తన ఉద్యోగ ప్రస్థానం లో విద్యార్థుల భవితకు తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు.త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశంతో సోమవారం తన పదవికి రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. శాసన మండలి నేడు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని, దిశ, దశ నిర్దేశించాల్సిన పెద్దల సభ కొన్నేళ్లుగా గాడి తప్పిందని పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే పెద్దల సభకు వన్నెతెస్తానని ప్రసన్న హరికృష్ణ అన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి తన పందొమ్మిది ఏళ్ల సర్వీసును వదులుకున్నానని తెలిపారు. పెద్దల సభలో మేధావి వర్గం ఉండాల్సిన అవసరం ఉందని, పట్టభద్రులంతా ఆలోచించి తనను ఆశీర్వ దించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. మంచి మార్పు కోసం, తనలాంటి వారిని శాసన మండలికి పంపేందుకు అన్ని వర్గాల ప్రజలు, మిత్రులు, పట్టభద్రులు కరీంనగర్పద్మనాయక కల్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి హాజరై చేయూతనివ్వాలని కోరారు. ఇప్పటికే ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొదటి దఫా పర్యటన పూర్తి చేసుకు విద్యవేత్తలను, మేధావులను, పట్టభద్రులను, నిరుద్యోగులను, ఉద్యోగులను వివిధ సంఘాల నేతలను కలిశానని ఇక నుంచి పూర్తి స్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి గాను తన ఉద్యోగానికి రాజీనామా చేశానని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రులు రాబోయే ఎన్నికల్లో నాకు ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. అనంతరం కరీంనగర్ బయలుదేరిన ప్రసన్న హరికృష్ణ కు జాతీయ రహదారిలోని రేణిగుంట టోల్గేట్ వద్ద అప్పటికే పెద్ద ఎత్తున వాహనాలతో గుమిగూడిన పట్టభద్రులు వివిధ సంఘాల నేతలు ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వందల వాహనాలతో డప్పు, చప్పుల మధ్య ర్యాలీగా కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాకి చేరుకోవడం జరిగింది.అక్కడి నుండి భారీ సంఖ్యలో అభిమానులతో ఒగ్గుడోలు డప్పు కళాకారుల వాయిద్యాల నడుమ పద్మనాయక కళ్యాణమండపం చేరుకున్నారు. అనంతరం సభను ఉద్దేశించి ముఖ్య అతిథి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. శాసనమండలి చరిత్రలో మొట్ట మొదటిసారిగా పట్టభద్రుల తరఫున పట్టభద్రులులో నుండి ఒక విద్యావేత్త అయినటువంటి ప్రసన్న హరికృష్ణ బరిలోకి దిగడం అత్యంత అభినందించదగ్గ అంశం అని తెలిపారు. విద్యను వ్యాపారమయం చేసి రాజకీయ ఉద్యోగం కోసం పాకులాడే వ్యక్తులు ఒకవైపు ఉండగా అదే విద్య కోసం విద్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం కోసం ఉన్న ఉద్యోగాన్ని త్యాగం చేసేటువంటి వ్యక్తి మరో వైపు ఉన్నాడు కాబట్టి విజ్ఞులైన పట్టభద్రులు జాగ్రత్తగా ఆలోచించి ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఒక కొత్త తరం రాజకీయానికి నాంది కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఇంతకాలం వరకు పట్టభద్రుల తరఫున వారి సమస్యల పట్ల స్పందించిన నాయకుడు మండలిలో కరువయ్యాడని ఎందుకంటే వాళ్లు ఫక్తు రాజకీయ నాయకులని, కానీ ఒక విద్యావేత్తగా ఒక ఉన్నత ఉద్యోగిగా అటు పట్టభద్రులకు నిరుద్యోగులకు ఇటు ఉద్యోగుల యొక్క సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తిగా వారి వాణి బాణీ ని శాసనమండలి వేదికగా బలంగా వినిపిస్తానని వారి సమస్యల పట్ల ప్రశ్నించడమే కాకుండా ఒక ప్రత్యామ్నాయ,పరిష్కార మార్గాలను కూడా వెతికే అవగాహన కలిగిన వ్యక్తిగా వారి వెన్నంటి నిలబడతానని ఈ వేదికగా హామీ ఇస్తున్నానని తెలిపారు. తన గెలుపు రాబోయే తరంలో సమాజంలో గుణాత్మకమైన మార్పు కోసం పరివర్తన కోసం తపిస్తూ రాజకీయంలోకి రావాలనుకునే యువతకు ఒక మార్గ నిర్దేశకంగా మారుతుందని తెలిపారు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైనటువంటి ఆయుధమని దానిని ఉపయోగించి భవిష్యత్తు రాజకీయ మార్పునకు సాక్షిగా నిలవాలని అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు తప్పనిసరిగా తన ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సభని ఇంత పెద్ద సక్సెస్ చేసిన అభిమానులు పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘంరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కే సురేందర్ రెడ్డి, తెలంగాణ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ , గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, టీఎన్జీవో కళాశాల విద్య నాన్ టీచింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు అసంపల్లి నాగరాజు, ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, బీసీ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ,ఉద్యోగ సంఘాల నేతలు రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నేతలు,ఓయూ విద్యార్థులు పట్టబద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు మీకు తాగుబోతుల్లాగా కనబడుతున్నారా సంజయ్?

**– రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల , అక్టోబర్ 28, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు తాగు బోతు లాగా కనపడుతున్నారా? సంజయ్ అని నిలదీశారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నిన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పత్రికా విలేకరిని ఒక మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సమాజం మీకు తాగుబోతులుగా కనిపిస్తున్నార?అని ఎమ్మెల్యే నిలదీశారు మీ ఇళ్లలో కుటుంబ సభ్యులందరూ కూర్చుని తాగే సంస్కృతి మీకు ఉందేమో కానీ తెలంగాణ సమాజానికి దీన్ని అంట కట్టకండి అని అన్నారు. విలేకరుల పట్ల ఎందుకు అంత ఉద్రేకంగా ప్రవర్తిస్తున్నాడో ఎమ్మెల్యే సంజయ్ కి కూడా అర్థం కావడం లేదని ఆయన మానసిక రుగ్మత బయట పెట్టుకున్నాడని కృష్ణారావు అన్నారు.ఈ సందర్భంగా తమకు ఇటీవల మెట్టుపల్లి కి చెందిన ఒక వైద్యుడు చెప్పిన విషయం జువ్వాడి కృష్ణారావు విలేకరులకు చెబుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని ఒకే విషయాన్ని పలు సందర్భాల్లో పలుమార్లు చెబుతూ పలుమార్లు ఖండిస్తూ ఉంటాడని కొన్ని విషయాల పట్ల ఉద్రేకంగా ఊగిపోతుంటాడని ఆ తర్వాత ఆ విషయాలను పూర్తిగా మర్చిపోతాడని ఇతనికి సరైన చికిత్స అవసరమని ఆ వైద్యుడు సూచించినట్టు తెలిపారు .కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తక్షణం నీకున్న మానసిక రుగ్మతకు చికిత్స తీసుకోమని లేకపోతే నీ ప్రవర్తన ఇలాగే ఉంటే పత్రికా ప్రతినిధులు ప్రజలు అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు కోరుట్ల నియోజకవర్గ పరువు తీస్తున్నాడని ఎమ్మెల్యేని జువ్వాడి కృష్ణారావు దుయ్యబట్టారు.

## వినియోగదారుల అవసరాల నిమిత్తం మూడు ఇసుక రిచ్ లకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి...)

(25వేల క్యూబిక్ మీటర్లు,) మానకొండూరు మండలంలోని లింగాపూర్ (60వేల క్యూబిక్ మీటర్లు), వెల్దిలోని ఇసుక రీచ్ లో ఉన్న 30వేల క్యూబిక్ మీటర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగిలిన ఇసుక రీచ్ లలో నీరు ఉన్నందున నవంబర్ 15 తర్వాత కమిటీ నిర్ణయం తీసుకుంటుంది అని తెలిపారు. అధికారులు సమన్వయము తో పని చేయాలి అని వివరించారు.ఈ సమావేశం లో మైనింగ్ శాఖ ఏడి రామాచారి, భూగర్భజలశాఖ నీటిపారుదల శాఖ,భూగర్భగనులు,వనరుల అధికారులు, తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పై పోరాడుతా

**బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు**

*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*



చట్టసభలలో పట్టభద్రుల ప్రాతినిధ్యానికై ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించారు. కానీ ఎమ్మెల్సీగా ఎన్నికైన వారు పట్టభద్రుల సమస్యల సాధనకై పాటు పడుట లేదా పోరాటం చేసుటకు బదులుగా ఎన్నికైన సభ్యులు వారి వారి ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నారు.కానీ పట్టభద్రుల సమస్యలను విస్మరిస్తున్నారని సోమవారం కరీంనగర్ లో తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుగుణాకర్ రావు అన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పన లేకుండా యువతి యువకులు నిరుద్యోగులుగ ఉన్నారని ఉద్యోగస్తులు, ప్రొఫెషనల్ లిస్టు లాంటి అనేక మంది పట్టభద్రుల సమస్యలపై ఎన్నికైన వారు చివరికి చట్టసభలలో కూడా మాట్లాడ తలేరని సుగుణాకర్ రావు అన్నారు. తనకు అవకాశం ఇస్తే పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పాటుపడతానని తెలిపారు.

**రైతులను శత్రువులుగా చూస్తున్నారు...**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలల అయినప్పటికీ రైతులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలుపరచలేదని అన్నారు. రైతులను శత్రువులుగా చూస్తున్నారని అన్నారు. రైతుల పండించిన పంట కొనుగోలు చేయడం లేదని దాని వలన తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని తద్వారా ఒక్కొక్క రైతు క్వింటాలకు 500రూపాయలు ఎకరాకు 10 నుండి 15వేల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతులను ప్రైవేటు వ్యాపారస్తుల దోపిడీకి సహకరిస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అలాగే రైతు భరోసా, పనిముట్ల కొనుగోలు సబ్సిడీ, కనీస మద్దతు ధర అన్ని విషయాలలో వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆగ్రహానికి గురి గాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో దుర్గం మారుతి, దేవేందర్ రావు, హరికుమార్ గౌడ్, బ్రహ్మం, ఆనంద్, కిషోర్, తిరుపతి, జితేందర్, నరహరి, సత్యనారాయణ, పబ్బ తిరుపతి పాల్గొన్నారు.

# మార్పు కోసమే రాజకీయల్లోకి

**కాగజ్ నగర్ లో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల నెలకొల్పేందుకు కృషి చేస్తా...**

**రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాల మౌళిక వసతుల కోసం 50వేల వితరణ.**

**రెబ్బన, కాగజ్ నగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

**నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తా...**

*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*





ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించే శాసన మండలికి పోటీ చేస్తున్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే శాసనమండలిలో గ్రాడ్యుయేట్ల గొంతుకనై వారి సమస్యలను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమం లో భాగంగా పలు విద్య సంస్థలలో పని చేస్తున్న టీచర్లకు, పట్టభద్రులతో సమావేశమై రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల ఆయన సమావేశంలో మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలసభ అయిన శాసనమండలి లో మేధావి వర్గం విద్యావంతులు ఉంటే సమాజానికి మేలు జరుగుతుందని ప్రజాసామ్య వ్యవస్థలో కీలకమైన ప్రజలకు ఉపయోగపడే బిల్లులను ఆమోదించడం తో పాటు ఉపయోగం లేని బిల్లులను తిరస్కరించే అధికారం శాసన మండలికే ఉందని ప్రజాస్వామ్యంలో వారి పాత్ర కీలకమని ప్రస్తుత వ్యవస్థలో మార్పు కోసమే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలతోతో పాటు నిరుద్యోగ నిర్మూలనకు స్కిన్ నైపుణ్య కేంద్రాలు ప్రారంభించడంతోపాటు యువతకు నిరుద్యోగ భృతి అందే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా రెబ్బెన ప్రభుత్వ , కళాశాలలో మెరుగైన వసతుల కల్పనకు 50 వేలు అందజేశారు..వెనుకబడ్డ ఆసిఫాబాద్ జిల్లా పై తనకు ప్రత్యేక ప్రేమ ఉందని త్వరలో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో నెలకొల్పి విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉంటానని హామీ ఇచ్చారు.రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యోగులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాది మంది పట్టభద్రులను కలిశానన్నారు.మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అన్ని సర్వేలు గెలుపు తనదేనని చెబుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు పిలుపుమేరకు వారిని కలుసుకున్నానని, బహుశా కాంగ్రెస్ టికెట్ పై బరిలో ఉండోచ్చని నరేందర్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మత్తు పనులు



*సుల్తానాబాద్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి )*

సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలోని గాండ్ల చెరువు కట్ట నుండి నరసింగరావు కుంట పొలాలకు వెళ్లే దారి దాదాపు మూడు కిలోమీటర్ దూరం పూర్తిగా చెడిపోవడంతో వ్యవసాయ పని నిమిత్తం రైతులు వెళ్లాలన్న తీవ్ర ఇబ్బంది కలిగే విధంగా ఉండేది దీనిపై కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి రోడ్డుకు మట్టి పోయించి రైతులకు అండగా నిలిచారు ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు ఎమ్మెల్యే విజయ రమణారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రిటైర్డ్ కార్మికులను పట్టించుకోని సింగరేణి

**నోరు మెదపని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు**




*గోదావరిఖని, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి )*

సింగరేణిలో పనిచేస్తూ రిటైర్ అయిన కార్మికులను యాజమాన్యం పట్టించుకోవడంలేదని జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం గోదావరిఖని గాంధీ నగర్ ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన కార్మికులకు రావలసిన సింగరేణి లాభాల వాటా, దీపావళి బోనస్ ఇచ్చే తేదీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే సర్వీస్ లో ఉన్న కార్మికులందరికీ పండగల ముందు చెల్లించారనీ, సర్వీసులో ఉన్న కార్మికులకు చెల్లించే ముందు రిటైర్డ్ కార్మికుల ను అసలు పట్టించుకోలేదన్నారు.రిటైర్డ్ కార్మికుల ఊసే ఎత్తకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో సంస్థ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కూడా మాట్లాడకపోవడం సిగ్గు చేయడానికి మండిపడ్డారు.అన్ని విషయాలలో స్పందిస్తున్న సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డ్ కార్మికులంతా 30-40 సంవత్సరాలు సింగరేణిలో పనిచేసి సంస్థ ఉత్పత్తి లాభాలకు కారణమైన వారి సేవలను గుర్తించకుండా వారిని నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఒకవైపు ప్రచారం చేస్తుందనీ. కానీ రిటైర్డ్ కార్మికులకు చెల్లించేందుకు మాత్రం మనసు ఎందుకు రావడం లేదనీ ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించి వెంటనే సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు లాభాల వాటా దీపావళి బోనస్ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆ తేదీని ప్రకటించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, డివిజన్ అధ్యక్షులు ఎం. కొమరయ్య, డివిజన్ నాయకులు ఎం సి బాబు, పి మొండయ్య, ఐ.సాంబయ్య, ఏ.చంద్రయ్య, జనార్ధన్, మల్లేశం పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల శాంతియుత ధర్నా




**జమ్మికుంట,అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:**

ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ పిలుపు మేరకు సోమవారం రోజున హుజురాబాద్ బ్రాంచ్ జమ్మికుంట స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 1956వ, సంవత్సరం నుండి కండిషన్ ప్రకారం ఏజెంట్లకు 35 శాతం కమిషన్ ను 40 శాతానికి పెంచాలని అడిగే క్రమంలో 27 శాతానికి కుదించారని, ఒక సామాన్య పాలసీదారుడికి ఒక సంవత్సరమునకు ఒక లక్షరూపాయలుగా ఉన్న పాలసీని రెండు లక్షలరూపాయలుగా సామాన్య ప్రజలపై భారం పెంచి ఉన్నత శ్రేణులకు మాత్రమే అవకాశం గా పాలసీ మారిందని, పాలసీదారుల అర్హత వయస్సు 55 సంవత్సరాలు ఉండగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలకు అర్హత వయసుగా కుదించిందని, దీని వలన భారతదేశంలో కోట్లమంది జనాభా 55 సంవత్సరంల లోపు ఉన్నవారు పాలసీలకు దూరమవుతున్నారని, ఏజెంట్లు చేసిన పాలసీలు ఒక సంవత్సరంలో సరెండర్ చేస్తే ఇంతకు మునుపు వారికి కమిషన్ రికవరీగా ఇచ్చేవారని, ఇప్పుడు రికవరీ కూడా లేకుండా చేశారని, పాలసీదారులకు జీఎస్టీ లేకుండా అవకాశం కల్పించి, ఎల్ఐసి పాలసీదారుల పెంపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, ఢిల్లీలో మంతనాలు జరపటానికి వెళ్లిన ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్లను అంగీకరించాలని, లేనిపక్షంలో భారత దేశంలో ఉన్న 14 లక్షల ఎల్ఐసి ఏజెంట్లు ఏకమై అవసరమైతే ఆల్ ఇండియా ఎల్ఐసి నాయకుల పిలుపు మేరకు, పార్లమెంటు ముట్టడికైనా సిద్ధంగా ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సుల్తానాబాద్ లో
# కార్తీక నగర సంకీర్తన



**సుల్తానాబాద్ ,అక్టోబర్ 28, ప్రజాజ్యోతి**

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ సాంబశివ దేవాలయం నుండి చేపట్టిన నగర సంకీర్తనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమికి ముందు నుండే ఆశ్వీజ పౌర్ణమి నుండి కార్తీక పౌర్ణమి వరకు ఈ నగర సంకీర్తన సాంబశివ దేవాలయం పూజారి పారువెల్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుంది. పూజారి రమేష్ శర్మ కార్తీక దీపం జ్యోతిని పట్టుకొని గిరాగా పలువురు దంపతులు ఆ జ్యోతిలో వత్తులు వేసుకొని మొక్కుకోవడం ఆనవాయితీగా వస్తుంది.. కాగా సోమవారం రామ ఏకాదశిని పురస్కరించుకొని పూజారి రమేష్ శర్మ కుమారుడు సాయి ప్రణయ్ శర్మ దీపం జ్యోతిని తీసుకొని రాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. నగర సంకీర్తన అనంతరం శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ... పురాణం శ్రావణం చెప్పారు, ... పూజారికి భక్తులు, దంపతులు దీప దానం చేసి ఆశీర్వచనం పొందడం జరిగింది.. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత వాడలో గల శివాలయం పూజారి వల్లకొండ మహేష్ శర్మ , భక్తులు బండి రామ్మోహన్, కొమురవెల్లి భాస్కర్, అంజయ్య ,సత్యం, శ్రీనివాస్, పైడ ఆంజనేయులు, మహిళలు పారువెల్ల కళ్యాణి, వైష్ణవి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన కే.జి.బీ.వి విద్యార్థులను
# పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**పెద్దపల్లి / సుల్తానాబాద్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)**

కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బీ.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముత్తారం మండలంలోని కే.జి.బీ.వి లో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించ దంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూయిడ్స్, స్టెరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. 53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాను

### ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాను

### ఏ రాత్రి ఫోన్ చేసిన ఫోన్ ఎత్తే అలవాటు నాకు ఉంది. నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది

### సర్దార్ రవీందర్ సింగ్ మాజీ మేయర్, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్



**ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:**

సోమవారం కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో వాకింగ్ చేస్తూ పట్టభద్రుల మద్దతును సర్దార్ రవీందర్ సింగ్ కోరడం జరిగింది. సర్కస్ గ్రౌండ్ వాకర్స్ పూర్తి మద్దతును వారికి ఇవ్వడం జరిగింది. వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలుపాలని వారు సర్కస్ గ్రౌండ్ లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే పట్టభద్రులకు, నిరుద్యోగులకు అండగా ఉంటానని వారికి ఉన్న సమస్యలను పరిష్కారానికి మండలిలో ప్రశ్నించే గొంతుకగా పోరాడుతాను కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రులకు రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానన్నారు. గతంలో నాకు కరీంనగర్ మేయర్ గా అవకాశం ఇస్తే నగర ప్రజల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్క్ రక్షించి పార్కులను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నగరపాలక సంస్థ అంటే మురికి కాలువలు తియ్యడం . రోడ్స్ వేయడం, డ్రైనేజ్ లు తీయడమే కదని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నా పదవీకాలం పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా . నాకు ప్రజలు దీవించి మండలికి పంపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల కోసం పనిచేస్తానని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తాను. నేను విద్యార్థి సంఘం నాయకుడిగా, న్యాయవాదిగా, కార్పొరేటర్ గా, మేయర్ గా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా నాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజలకోసమే పని చేశాను నేను నిత్యం మీ కండ్లముందు కదలదేవాడిని, ఏ రాత్రి ఫోన్ చేసిన నాకు ఫోన్ ఎత్తే అలవాటు ఉంది నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి తెచ్చే ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికే ప్రయత్నం చేస్తాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. పట్టభద్రులకు రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానుగతంలో నాకు కరీంనగర్ మేయర్ గా అవకాశం ఇస్తే నగర ప్రజల కోసం మున్సిపల్ పరిధిలో ఉన్న పార్క్ రక్షించి పార్కులను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా . నగరపాలక సంస్థ అంటే మురికి కాలువలు తియ్యడం . రోడ్స్ వేయడం, డ్రైనేజ్ లు తీయడమే కదని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి నా పదవీ కాలం పనిచేయడం జరిగింది. ఇప్పుడు ఎమ్మెల్సీగా నాకు ప్రజలు దీవించి మండలికి పంపిస్తే నిరుద్యోగుల, పట్టభద్రుల కోసం పనిచేస్తానని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తాను. నేను విద్యార్థి సంఘం నాయకుడిగా, న్యాయవాదిగా, కార్పొరేటర్ గా, మేయర్ గా, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా నాకు ఏ అవకాశం వచ్చిన అది ప్రజల కోసమే పని చేశానన్నారు. నేను నిత్యం మీ కండ్లముందు కదలదేవాడిని, ఏ రాత్రి ఫోన్ చేసిన నాకు ఫోన్ ఎత్తే అలవాటు ఉంది నా సెల్ ఫోన్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి తెచ్చే ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించడానికే ప్రయత్నం చేస్తాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.

# ఎల్ఐసీ పాలసీదారులపై జీఎస్టీ భారాన్ని తగ్గించాలి

### ఏజెంట్లను అన్ని విధాలుగా ఆదుకోవాలి

### క్లాబ్యాక్ క్లాజుపై ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన, ఆందోళన



**హుజూరాబాద్, అక్టోబర్28, ప్రజాజ్యోతి:** పాలసీ పునర్నిర్మాణం మధ్య కమీషన్ కోతలు, క్లాబ్యాక్ క్లాజుపై నిరసనగా ఎల్ఐసీ ఆలిండియా లియాఫీ పిలుపు మేరకు సోమవారం హుజూరాబాద్ బ్రాంచ్ కార్యాలయం ముందు ఎల్ఐసీ ఏజెంట్లు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ యాజమాన్యంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పాలసీలను పంపిణి చేసే ఏజెంట్ల పాలసీ హోల్డర్లు ముందస్తుగా సరెండర్ చేసిన పాలసీల కోసం ప్రవేశపెట్టిన కొత్త క్లాబ్యాక్ క్లాజును వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేస్తూ ఆందోళన తెలిపారు. బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులు పంజాల ప్రభాకర్, కార్యదర్శి చందుపట్ల నర్సింహా రెడ్డిలు మాట్లాడుతూ... అక్టోబర్ నెలలో అమల్లోకి తెచ్చిన పాలసీ విధి విధానాలు ఏజెంట్ల మనుగడను దెబ్బ తీసేలా ఉన్నాయన్నారు. బీమా రంగంలో పాలసీదారులకు, ఏజెంట్లకు నష్టం చేకూరుస్తూ ఎల్ఐసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస భీమా రూ. 1 లక్ష నుండి 2 లక్షల రూపాయలకు పెంచడంవల్ల సాధారణ కుటుంబాలు భీమా సౌకర్యాన్ని కోల్పోతున్నాయని అన్నారు. పాలసీ చేసుకోవడానికి 55 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలకు తగ్గించడం వలన అర్హత కోల్పోతున్నారని, మార్పులో భాగంగా ఏజెంట్లకు 1956 ఎల్ఐసీకి జాతీయం చేసినప్పుడు దాని కంటే కమిషన్ తగ్గించడం వలన ఏజెంట్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎల్ఐసీలో ఐఆర్డీఏ ప్రమేయంతో జరుగుతున్నటువంటి ఎల్ఐసీ మేనేజ్మెంట్ కేంద్ర ప్రభుత్వంతో కుట్ర పన్నుతుందని, ఈ ప్రయత్నాన్ని మానుకొని పాత విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఎల్ఐసీ పాలసీ వినియోగదారులపై జీఎస్టీ భారాన్ని తగ్గించి, ఏజెంట్లను అన్ని విధాలుగా ఆదుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ లియాఫీ కోశాధికారి బాలసాని రవీందర్, జోనర్ నాయకులు దేవాల్ రెడ్డి, సాంబ శివ రెడ్డి, డివిజన్ నాయకులు యం. సంపత్అవు, ఎస్ సత్తయ్య, ఒగ్గు రమేష్, కొండ తిరుపతి. జక్కె శ్రీనివాస్, రాజమల్లు, వెంకటేశ్వర్లు, ఒద్దె రమేష్, సమ్మారావు, పంజాల తిరుపతి , ఏజెంట్లు తదతరులు పాల్గొన్నారు.

# నిరుపేదల నివేశన స్థలాన్ని కబ్జా చేసిన ప్రభుత్వ ఉద్యోగి

### .. రాజకీయ అధికార అండదండలతో నిరుపేద భూములపై కన్ను?






**జమ్మికుంట, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** జమ్మికుంట మండలం ధర్మారం శివారులోని కోరపల్లి రోడ్ జమ్మికుంట పోలీస్ క్వార్టర్స్ ముందున్న సర్వేనెంబర్ 467/14లో 1989లో నాటి ప్రభుత్వం నిరుపేదల కింద సుమారు 15 మంది లబ్ధిదారులకు కేటాయించగా అందులో నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే.రావుల సుశీల లకు ఫ్లాట్ నెంబర్ 15 స్థలాన్ని గొట్టే హర్షవర్ధన్ కన్నేసి అక్రమంగా రేకుల షెడ్డు ను నిర్మించుకున్నాడని, రావుల సుశీల కుమారుడు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన స్థలంలో అక్రమంగా రేకుల షెడ్డు ను నిర్మించుకున్నాడని తన కుమారుడు భార్య వెళ్లి అడ్డుకొనగా ఎస్సీ కులానికి చెందిన గొట్టే హర్షవర్ధన్ కులం పేరుతో దూషించారని తన అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చారనిపట్టాదారు రావుల సుశీల కుటుంబంపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదు చేయగా, అప్పుడున్న పోలీస్ అధికారులు విచారణ జరిపి తప్పుడు కేసు కింద అట్టి కేసును కొట్టివేయడం జరిగిందని తెలిపారు. నాటి నుండి తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న గొట్టే హర్షవర్ధన్ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి పత్రాలు సమర్పించకుండా సర్వేనెంబర్ వేయకుండా ఇంటినెంబర్ తీసుకొని తప్పుడు పత్రాల ఆధారంగా బిజిగిరి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సర్దన రవీందర్ తల్లి యగు సర్ధన ఎల్లమ్మ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు ఆరోపించారు...నాటి నుండి నేటి వరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, జమ్మికుంట పోలీస్ స్టేషన్, చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సుమారు 15 మంది నిరుపేదలకు 1989సం.లో నివేశన స్థలాలు జారీ చేయగా అట్టి భూమిని అక్రమార్కులు అధికారుల రాజకీయ అండ దండలతో కబ్జాలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తాసిల్దార్ కు వినతి

**సుల్తానాబాద్ అక్టోబర్28(ప్రజా జ్యోతి)** టిపియూఎస్ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల శాఖ సోమవారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి కి ఉపాధ్యాయుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిపియూఎస్ మండల అధ్యక్షులు రమేష్ బాబు, ప్రధాన వెంకటేశ్వర్లు, జిల్లా గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు జైపాల్ రెడ్డి, లక్ష్మయ్య, మహిళా కార్యదర్శి పుష్పలత, మండల బాద్యులు రవి ప్రసాద్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ద్వారా వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడిఏ, పిఆర్సి, పెండింగ్ బిల్లులు పరిష్కారం అవుతాయని, ఉపాధ్యాయులు పది నెలటకు పైగా ఎదురు చూస్తునే ఉన్నారని చెప్పారు. ఇప్పటికైనా ఏరి కోరి తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం మమల్ని కూడా ప్రజలుగా గుర్తించి మా న్యాయమైన మా డిమాండ్స్ నీ పరిస్కరించాలి అని ప్రభుత్వన్ని కోరినారు.



## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ప్రైవేట్ టీచర్ల కు ఘనంగా సన్మానం



**జమ్మికుంట, అక్టోబర్28, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో జమ్మికుంట లోని పలు ప్రైవేట్ పాఠశాలలో విద్యా బోధన చేసి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన మాజీ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి, తాటిపాముల వేణు గోపాల్ లను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మాజీ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా టిపిటిఎల్ఏ లో ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ లు తనకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.. ప్రైవేట్ ఉద్యోగులుగా పని పనిచేస్తున్నామని చింతించకుండా కష్టపడి రాబోయే ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. చుక్క భాస్కర్, జగన్, విజయ్, రహమాన్, అంజిబాబు, రాజేందర్, శ్రీనివాస్, రాజశేఖర్, కిషన్, వంశీ, మహేష్, స్వర్ణలత, పద్మ, సంగీత, శారదా ప్రైవేటు లెక్చరర్లు టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జీడి రవితేజకు ఘనంగా సన్మానం



**హుజురాబాద్, అక్టోబర్28, ప్రజాజ్యోతి:** హుజురాబాద్ కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తున్న జీడి రవితేజను కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టిఐ డిపార్ట్ మెంట్ కు లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియమించిన సందర్భంగా హుజురాబాద్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు , అడ్వకేట్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సన్మానించి రవితేజకు అభినందనలు తెలియజేసి పేద ప్రజలకు దళితులకు సరైన న్యాయం అందించుటకు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రముఖ కవి నాగుల సత్యం గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవుని రవీందర్ మాదిగ, రిటైర్డ్ ఉద్యోగి కలవల మల్లయ్య, రొంటాల బుచ్చయ్య, అడ్వకేట్లు రఫీ, కలకోటి శ్రావణ్, ఎమ్మార్పీఎస్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు రొంటాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణం దారులు తగు జాగ్రత్తలు పాటించాలి

### అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణం దారులు తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి అన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బాణా సంచ దుకాణాల 16మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి అనుమతి ఇవ్వడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా (పటాసులు) విక్రయిస్తే వాటిని జప్తు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు... అలాగే డిగ్రీ కళాశాల కళాశాల మైదానంలో దుకాణాలు కేటాయించబడిన వారు తమ తమ దుకాణాల వద్ద కచ్చితంగా నీటి డ్రంబులు, కొద్దిపాటి ఇసుక ఉండే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు షాపుల మధ్యల 10 ఫీట్ల దూరం ఉండాలని సూచించారు...బాణ సంచా విక్రయానికి షాపులు కేటాయించబడిన యజమానులు నిబంధనలు పాటించకుంటే వారి కేటాయించిన అనుమతిని రద్దు చేసి, సామాగ్రిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**కొడిమ్యాల, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. మండలంలోని పూడూర్, కొనాపూర్, సూరంపేట గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించాడు. రైతులు ఇబ్బంది పడకుండ నిర్వహకులు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలివేరి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, గోల్కొండ రాజు, ప్యాక్స్ చైర్మన్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

